# నవభూమి హైదరాబాద్

30 జూలై,2025 బుధవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in






# కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం

- ❑ పాతికేళ్ల అవసరాలకు తగినట్లు ప్రణాళికలు
- ❑ మెట్రో పనులు వేగవంతం చేయాలి
- ❑ నగరానికి ఐకానిక్‌గా మూసీ అభివృద్ధి ఉండాలి
- ❑ ఎంఏయూడీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

12

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అటువంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని సీఎం ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని... ఇందుకు రానున్న 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఇందుకుగానూ ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సీఎం సూచించారు.

# మీ ఔదార్యానికో సలాం!

- ❑ పేద విద్యార్థులకు రూ.1.20 లక్షల ఫీజు చెల్లింపు
- ❑ వాసవీ వనిత క్లబ్ ప్రెసిడెంట్ కృష్ణ కుమారి - సుదర్శన్ దంపతుల ఔదార్యం
- ❑ మంచిగా చదువుకుని మరో నలుగురికి సహాయపడాలి
- ❑ విద్యార్థులను కోరిన శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ సుధాకర్









**వనస్థలిపురం జులై 29 నవభూమి ప్రతినిధి:** వాసవీ వనిత క్లబ్ ప్రెసిడెంట్ కృష్ణ కుమారి – సుదర్శన్ దంపతుల ఔదార్యాన్ని పలువురు కొనియాడుతున్నారు. నలుగురు పేద విద్యార్థులకు రూ.1.20 లక్షల పాఠశాల ఫీజును చెల్లించి వారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. నలుగురు విద్యార్థులకు చదువుల నిమిత్తం ఆర్థిక సహాయంగా విద్యార్థులకి సంవత్సరానికి సంబంధించి పూర్తి ఫీజులు రూ.120,000 లు శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యానికి చెల్లించి, ఆ రశీదులను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా పేద విద్యార్థులకు తమ చదువు నిమిత్తం 21 వేల రూపాయల విలువ చేసే అకాడమిక్ ప్రైవేటు పుస్తకాల కిట్ లను ఇవ్వడం జరిగింది. ఇటువంటి విద్యా దాన సహకార కార్యక్రమంలో భాగంగా ఆదిత్య స్కూల్స్ అండ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ శ్రీమతి సరిత పాల్గొన్నారు. చైర్మన్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఉదార స్వభావంతో విద్యార్థులకి సహాయం చేసిన సుదర్శన్ దంపతులకు, క్లబ్ ప్రెసిడెంట్ కృష్ణకుమారి కి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ ఉన్నతమైన విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని ఇలాగే మరికొంతమందికి సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి వేణుమాధవ్, రాయల శ్యాంసుందర్, బాదం జగదీష్, స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఇతర సభ్యులు పాల్గొనడం జరిగినది









## తెలంగాణలో మానవ హక్కుల కమిషన్ శిబిరం

# ప్రభుత్వ చర్యలపై సమీక్ష

- ❑ తెలంగాణలో జరుగుతున్న రెండు రోజుల జాతీయ మానవ హక్కుల కమిషన్ శిబిర సమావేశం
- ❑ నేడు డా. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ఇన్‌స్టిట్యూట్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అధికారులతో కమిషన్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించింది



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** రాష్ట్రంలోని ప్రధాన మానవ హక్కుల సమస్యలపై చర్చించి, వాటిని ఎదుర్కొనడంలో ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న చర్యలు, సంక్షేమ చర్యల అమలును సమీక్షించడం ఈ సమావేశం లక్ష్యం. ఈ సమావేశానికి జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గౌరవనీయ న్యాయమూర్తి వి. రామసుబ్రమణియన్ అధ్యక్షత వహించగా, గౌరవనీయ సభ్యులు న్యాయమూర్తి బిద్యుత్ రంజన్ సారంగి, శ్రీమతి విజయ భారతి సాయనీ, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గౌరవనీయ న్యాయమూర్తి డా. షమీమ్ అక్తర్ పాల్గొన్నారు. కేంద్ర కమిషన్ తరఫున కార్యదర్శి జనరల్ శ్రీ భరత్ లాల్, డైరెక్టర్ జనరల్ (ఇన్వెస్టిగేషన్) శ్రీ ఆర్.పీ. మీనా, డిప్యూటీ రిజిస్ట్రార్ (లా) శ్రీ ఇంద్రజీత్, డా. ముఖేష్, ఎస్ఎస్‌పీ (ఇన్వెస్టిగేషన్) శ్రీమతి ఇలక్కియా కరుణాగరణ్, ఐపిఎస్ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణా రావు, అధ్యక్షతన హెూం, మహిళా, శిశు సంక్షేమం, విద్య, అటవీ, వ్యవసాయం, ఎస్సీ అభివృద్ధి, పోలీస్ విభాగాల నుండి సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29: సమావేశంలో మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, పోషకాహార లోపం, మనుషుల–ప్రాణుల మధ్య ఢీకొన్న ఘటనలు, ప్రాథమిక విద్యలో లోపాలు, ఎస్సీ సంక్షేమం, రైతుల సమస్యలు, హక్కుల అంశాలపై చర్చ జరిగింది.



శ్రీ రవి గుప్తా, హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించి శాఖల సమన్వయానికి నేతృత్వం వహించారు. మానవ హక్కుల పరిరక్షణలో పరిపాలనా పారదర్శకత, న్యాయవ్యవస్థ పటిష్టతపై రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను పునరుద్ఘాటించారు.శ్రీమతి చారు సిన్హా, అదనపు డీజీపీ (మహిళల భద్రత సీఐడి), మహిళల భద్రత, హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విపుల వివరణ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా టీమ్స్, భరోసా కేంద్రాలు విస్తరణ, ప్రతి జిల్లాలో మైత్రి క్లినిక్‌లు ఏర్పాటు, ట్రాఫిక్ అసిస్టెంట్‌లుగా ట్రాన్స్ జెండర్‌లకు ఉద్యోగ అవకాశాలు, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను వివరించారు. శ్రీమతి అనితా రామచంద్రన్, మహిళా, శిశు సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీగా, పిల్లలపై నేరాలు, పోషకాహార లోపం వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఆరోగ్య లక్ష్మి, బాల అమృతం వంటి పథకాల అమలు, అంగన్‌వాడీ, ఆశా,



స్వయంసహాయక గ్రూపుల పాత్రను వివరించారు. శ్రీమతి సి. సువర్ణ, ప్రధాన అటవీ సంరక్షణాధికారి, ప్రాణి–మనుషుల మధ్య సంభవిస్తున్న సంఘర్షణలపై, అటవీ హక్కుల చట్టం అమలు, నిధుల వినియోగం, వన్యప్రాణుల నివాస ప్రదేశాల పరిరక్షణపై మాట్లాడారు. శ్రీమతి కె. శిథిజా, ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, రాజీవ్ యువ వికాసం వంటి ఆర్థిక, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే పథకాలను వివరించారు. నవీన్ నికోలస్, పాఠశాల విద్యా కమిషనర్‌గా, ప్రాథమిక విద్యా ప్రాప్యతను మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలు, బడిబాట కార్యక్రమం, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు, ఫేసియల్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ గురించి వివరించారు. శ్రీ బి. గోపీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా, రైతు భరోసా, రైతు బీమా, పంట రుణ మాఫీ వంటి పథకాల అమలును వివరించారు.

# సాకి చెరువు కట్టపై మహనీయుల విగ్రహాలు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా ఉన్న మహనీయుల విగ్రహాలను సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ మూలంగా రామచంద్రపురంతో పాటు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రహదారి సమీపంలో గల మహనీయుల విగ్రహాలు వేరే చోటికి తరలించాల్సి వస్తుందని తెలిపారు. ప్రధానంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం, ప్రజా గాయకుడు గద్దర్, స్వామి వివేకానంద, కొండ లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ అమరవీరుల స్థూపం, చాకలి ఐలమ్మ, రాణా ప్రతాప్, సర్వాయి పాపన్న, ఛత్రపతి శివాజీ విగ్రహాలను సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోకి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇక్రిశాట్ పక్కన, చాచా నెహ్రూ విగ్రహాన్ని ఐబి సమీపంలోకి తరలించనున్నట్లు తెలిపారు.

రహదారి విస్తరణలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డిఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కేజేఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆశా వర్కర్లకు చీరల పంపిణీ







**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** జూనియర్ కేజేఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేసారు. బొల్లారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు బిజెపి నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు (జూనియర్) కొత్వాల్ జయరాం రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సమాజ శ్రేయస్సు తమ శ్రేయస్సుగా భావించి అహర్నిశలు కష్టపడుతున్నటువంటి ఆశ వర్కులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఎప్పుడు ప్రజల కోసం పగలు రాత్రి తేడా లేకుండా ఎవరికి ఏ ఇబ్బంది కలిగి ఉన్న ఆశ వర్కర్లు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను చూడడం సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే ఆశ వర్కర్లకు మా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా చీరలు ఇవ్వడం చాలా సంతోషంగా భావిస్తున్నానని బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి అన్నారు.అనంతరం బొల్లారంలోని చర్చి బస్తిలో ఉండే మనెమ్మ కుమారుడు రవి 30 సంవత్సరాలు లివర్ సమస్యతో బాధపడుతున్న రవి తల్లి మన్నెమ్మ ఆనంద్ కృష్ణారెడ్డికి వచ్చి నా కొడుకుకు లివర్ ప్రాబ్లం ఉంది సార్ నేను పెన్షన్ తోనే జీవనం సాగిస్తున్నాను నాకు ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి తన ఇంటికి వెళ్లి మూడు నెలల సరిపోయే నిత్యవసర సరుకులు,ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు అందచేశారు.

# తిరుమలకు వైభవంగా ప్రారంభమైన మహాపాదయాత్ర

## ■ 21వ మహాపాదయాత్రలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు పట్టణం నుండి తిరుమలకి సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రారంభమైన 21వ మహాపాదయాత్రలో మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.దైవచింతనతో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చెంతకు 20సార్లు పాదయాత్ర పూర్తిచేసి నేడు 21వ సారి ప్రారంభించడం గొప్ప విషయం అని నీలం మధు అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు పట్టణం మహంకాళి ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు సీసాల రాజు ఆధ్వర్యంలో చేపట్టిన 21వ మహాపాదయాత్రలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీసాల రాజు వారి మిత్రబృందాన్ని ఘనంగా సత్కరించి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేయాలని ఆకాంక్షించి కాసేపు వారి వెంట నడిచారు, ప్రతి ఏడాది దైవచింతనతో చేపట్టే పాదయాత్ర మంచి పరిణామం అని నీలం మధు ముదిరాజ్ అన్నారు.స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** అర్హతలున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చించి రేషన్ దుకాణాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. డబ్బుల కోసం రేషన్ బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించ వద్దని విజ్ఞప్తి చేశారు. అలా విక్రయిస్తే శాశ్వత ప్రాతిపదికన రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

చిన్నచిన్న కారణాలతో రేషన్ కార్డుల దరఖాస్తులను తిరస్కరించవద్దని అధికారులకు ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు. మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వరూప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పాఠశాలగా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

## ■ హాజరైన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ పథకం ద్వారా ఉత్తమ పాఠశాలగా ఎన్నికైన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైయ్యారు. దేశ వ్యాప్తంగా పిఎం శ్రీ ద్వారా ఎంపికైన పాఠశాలలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వర్చువల్ మోడ్ లో జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలగా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. తెల్లాపూర్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్య అధికారి పీపీ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ బుచ్చిరెడ్డి, రాగం దేవేందర్ యాదవ్, హెడ్ మాస్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ భౌతికకాయానికి రెవిన్యూ సిబ్బంది నివాళి





**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ లోని భరత్ నగర్ కు చెందిన లక్ష్మణ్ (58) గుండెపోటుతో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఉప్పల్ డిప్యూటీ తాసిల్దార్ డి.సునీల్ కుమార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది మంగళవారం సాయంత్రం ఓల్డ్ భరత్ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మణ్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా పొరుగు సేవలు ఉద్యోగ విశేష సేవలందించారు. ఆయన చేసే సేవలను ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ రెవెన్యూ సిబ్బంది నాగలక్ష్మి,అనంతరాములు, అలివేలు,విజయలక్ష్మి,స్వాతి, లక్ష్మి,స్వామి,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి 21వ మహా పాదయాత్రకు ఘనప్రారంభం

## శ్రీ గండమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేసి సన్మానించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి- పటాన్‌చెరు మహంకాళి దేవాలయం నుండి తిరుమల-తిరుపతి వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య దర్శనం కోసం సీసాల రాజు ఆధ్వర్యంలో 21వ మహా పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా రామచంద్రాపురంలోని శ్రీ శ్రీ శ్రీ గండమ్మ తల్లి దేవాలయం వద్ద పాదయాత్ర బృందాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో సాగనున్న ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి కావాలని కోరుకున్నారు.

# పటాన్ చెరు నుండి తిరుపతి వరకు పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి- పటాన్ చెరు పట్టణానికి చెందిన సీసాల రాజు ప్రతి ఏటా నిర్వహించే తిరుపతి పాదయాత్రను మంగళవారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పటాన్ చెరు పట్టణంలోని మహంకాళి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 21 సంవత్సరాలుగా తిరుపతి వరకు పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాదయాత్ర దిగ్విజయవంతం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, భక్తులు, తదితరులు ఉన్నారు

# అల్వాల్ అంజనాపూరి కాలనీలో ఇంటి తాళం పగులగొట్టి చోరీ



అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 29: అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి అంజనాపురి కాలనీ, మచ్చబొల్లారం లో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు ఇంటిలోకి తాళం పగులగొట్టి బీరువాలో ఉంచిన 26 తులాలు బంగారు ఆభరణాలు, 2.5 తులాల వెండి నగలు, రూ. 20 వేల నగదును దొంగతనం చేశారు. బాధితుడు ఇశాంక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అల్వాల్ పోలీసు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్, సీనియర్ అధికారులు నేర స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించే పనిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు

# దేవుడి పేరుతో భూ ఆక్రమణలు ప్రజావాణిలో 51 ఫిర్యాదులు

## ■ మూసాపేటలో ఉద్రిక్తత









కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,జూలై 29 : రహదారులు, పార్కులు, డ్రైన్ లు అని చూడకుండా, ప్రభుత్వ స్థలాలను భూ ఆక్రమణకారులు దేవుని పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు. గుడులు, ప్రార్థనా మందిరాల పేరుతో స్థలాలను ఆక్రమించి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సోమవారం జరిగిన హైడ్రా ప్రజావాణిలో ఈ అంశంపై 51 ఫిర్యాదులు వచ్చాయి. అధిక ఫిర్యాదులు కూకట్పల్లి, పటాన్చెరువు సికింద్రాబాద్ ప్రాంతాలనుంచి వచ్చినవే. కొన్ని హెచ్ఎండిఏ లేఔట్లలో కూడా గుడుల పేరుతో ఆక్రమణలు చేస్తున్నట్లు నివాసితులు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. మత, కుల సంఘాల మద్దతుతో నోరు మూయిస్తున్నారని బాధితులు వాపోయారు.

**తాజాగా మూసాపేటలో ఉద్రిక్తత :**

సోమవారం హైడ్రా కు అందిన ఫిర్యాదుల నేపథ్యంలో, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట ఆంజనేయ నగర్ లో మంగళవారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. హుడా అనుమతితో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో సుమారు 2000 గజాల స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేయాలని జీహెచ్ఎంసీ రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసింది. శంకుస్థాపన అనంతరం కాంట్రాక్టర్ పనులు ప్రారంభించేందుకు వచ్చిన సమయంలో కొంతమంది ఆక్రమణదారులు అభివృద్ధి పనులను అడ్డుకున్నారు. కాగా స్థానిక ముస్లిం ప్రతినిధులు జెండా పాదినట్లు సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, భారీ బందోబస్తు తో ఫెన్సింగ్ పనులు ప్రారంభించేందుకు హైడ్రా సిబ్బందికి సహకరించారు. మతవర్గ సభ్యుల నిరసనను అదుపులోకి తీసుకుని, పరిస్థితిని శాంతింపజేశారు. ఈ ఘటనపై హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ స్పందించారు. గూగుల్ మ్యాప్ ఆధారంగా పరిస్థితిని పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సొసైటీలు ఖాళీ స్థలాలను ప్లాట్లుగా అమ్మితే, ఎఫెక్ట్ ప్రొడక్షన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తం మీద దేవుడి పేరుతో భూములు ఆక్రమించాలనుకునే ఈ దందాకు చెక్ పెట్టేందుకు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిరంతర పోరు

- ■ సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం
- ■ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విరివిగా విరాళాల సేకరణ
- ■ సీపీఐ,ఏఐవైఎఫ్పిలుపు




కుత్బుల్లాపూర్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి ) ప్రజా సమస్యలపై నిత్యం కమ్యూనిస్టులు నిరంతర పోరు సల్పిస్తారని అఖిల భారతయువజనసమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఘట్కేసర్ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ పిలుపునిచ్చారు.ఆగస్టు 19-22 వరకు కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం లో జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ లో మహాసభల కరపత్రాలను పంచుతూ కూపన్ల ద్వారా విరివిగా విరాళాలను సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఘట్కేసర్ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్‌లి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో ఆగస్టు 19-22 వరకు జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మహాసభల జయప్రదానికి కరపత్రాలను పంచుతూ ప్రజలను మమేకం చేయాలని తద్వారా విరివిగా విరాళాలను సేకరించాలని కోరారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని వారు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు.ఇప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరిందని అన్నారు.ధరలను నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. గవర్నర్ ల వ్యవస్థ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. స్వతంత్ర వ్యవస్థలను కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్క కార్యకర్త , నాయకులు పోటీ పడి పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కల్లూరు జయచంద్ర, ఏఐవైఎఫ్ ఘట్కేసర్ మండల కార్యదర్శి సంపంగి శివ తదితరులు పాల్గొన్నారు.



# బీహెచ్ఈఎల్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 29:** అల్వాల్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ కాలనీలో కాలనీ సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిహెచ్ఎంసి, వాటర్ బోర్డు అధికారులు రాకేష్, రెహ్మత్, అరవింద్, సాజిద్, ప్రదీప్ ఇతరులతో కలిసి భేల్ ఎన్క్లేవ్‌లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రోడ్లు, మురుగునీటి పారుదల కొమ్మల కత్తిరింపుకు సంబంధించిన సమస్యల గురించి నివాసితులతో సంభాషించారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# రాణిగంజ్ డిపోలో 214వ వారం జ్ఞానమాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 29:** రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాలయొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం 214వ వారం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది 214వ వారం పూలమాలము సిహెచ్ సంపత్ డి రామచంద్ర బి.నరేందర్ మిగతా కార్మికులు టీ.విజయ్ కుమార్ శ్రామిక్ జీవన్ శ్రామిక్ సుద్దాల సురేష్ ఎం గోపి వె య్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చునని సురేష్ తెలిపారు

# పార్టీ పెద్దలతో భేటీ తర్వాత క్లారిటీ ఇస్తా: రాజా సింగ్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందంటూ కొంత మంది సోషల్ మీడియా వేదికగా లేని పోని గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీ పెద్దలు తనను పిలుస్తారన్నారు.

# రాజ్యాధికారం కోసం బీసీ కవులు, కళాకారులు ఒక్కటి కావాలే

- తెలంగాణలో ఇక వచ్చేది బీసీల రాజ్యమే
- బీసీ కల్చరల్ ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక
- రాష్ట్ర అధ్యక్షులుగా వరంగల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దరువు అంజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోదారి శ్రీను ఎన్నిక
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి







**కుత్బుల్లాపూర్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి)** ప్రపంచ చరిత్రలో సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఏ ఉద్యమం విజయవంతం కాలేదని, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వరకు కవులు కళాకారులు రచయితలు సాంస్కృతిక సేనగా ఏర్పడి ఉద్యమిస్తేనే ఉద్యమాలు విజయం సాధించాయని, ఇప్పుడు తెలంగాణలో జరిగే బీసీల రాజకీయ పోరాటానికి సాంస్కృతిక ఉద్యమం తోడు అయితే ఇక వచ్చేది బీసీల రాజ్యమేనని ఇది ఎవరు ఆపలేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు కళాకారులు తరలివచ్చి బిసి కల్చరల్ ఫోరం వేదికను ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలోని బీసీ కళాకారులు కవులు సామాజిక దోపిడీ అసమాన తలపై, అలాగే ప్రాంతీయ వివక్ష పై తమ కలం ద్వారా, గలం ద్వారా పోరాడారని దీనితో తెలంగాణలో సామాజిక రాజకీయ చైతన్యంతో పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కూడా జరిగిందని, ఇప్పుడు తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై, అలాగే బీసీలకు రాజకీయ అధికారంకి కవులు కళాకారులు తమ కళాలను గలాలను ఓటు ఓటు చైతన్యంతో బీసీలను రాజకీయ చైతన్యంగా మార్చి రేపటి బీసీల రాజకీయ అధికారానికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బీసీ కవులు కళాకారులు అంతా ఏకధాటిగా ముందుకు వచ్చి పార్టీ జెండాలను, ఎజెండాలను పక్కకు పెట్టి బీసీల భావజాల వ్యాప్తినీ పల్లె పల్లెకు తీసుకెళ్లి బీసీ ఉద్యమ చరిత్రను తిరగరాయాలని, బీసీల రాజకీయ పోరాటంలో కోట్లాదిమందిని భాగస్వామ్యం చేయాలని కళాకారులకు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ బీసీ కళాకారులు ఏకం కావడం చాలా అభినందనీయమని, దేశ వ్యాప్తంగా కూడా బీసీల వాణి బలంగా వినపడుతున్న ఈ క్రమంలో దీనికి తోడు బీసీ కళాకారులు ఒక్కటే తమ రచనల ద్వారా పాటల ద్వారా ధూంధాంల ద్వారా బీసీల రాజకీయ చైతన్యాన్ని రగిలించాలని ఆయన పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కాకుండా ఒక బీసీ బిడ్డగా ఈ సమావేశానికి హాజరయ్యానని బీసీల ఐక్యత కోసం కళాకారులు కృషి చేస్తే వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, దేశంలో రాష్ట్రంలో బీసీలకు మంచి రోజులు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు బీసీల ఐక్యతకు తనవంతుగా కృషి చేస్తూ బీసీ రిజర్వేషన్ల ఆమోదానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు బీసీ కల్చరల్ ఫోరం నూతన కార్యవర్గం ను ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.

రాష్ట్ర అధ్యక్షులుగా వరంగల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దరువు అంజన్న, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కోదారి శ్రీను,ఉపాధ్యక్షులుగాఅభినయ శ్రీనివాస్,అంబటి వెంకన్న, కోశాధికారిగా బీసీ రామలింగం, సంయుక్త కార్యదర్శిలుగా మల్లీక్ తేజ,బుర్రసతీష్, ప్రకాష్, ప్రచారకార్యదర్శిలుగా..పొద్దు పోడుపు శంకర్, రాచకొండ రమేష్,రాచకొండ రంగన్న,సాంస్కృతిక కార్యదర్శిలుగావడ్లకొండ అనిల్, జడల రమేష్,జీ వై కృష్ణ సహాయ కార్యదర్శిలుగా మధుప్రియ,మామిళ్ళ మౌనిక,పరకాల అజయ్, సిద్దిపేట శ్రీనివాస్, ఐల నరసింహ స్వామి, సలహా దారులు గామోహన్ బైరాగి, ఐలా నరసింహ చారి,సిద్దిపేటశ్రీనివాస్,ఒగ్గు రవి,జనగామ సోమేశ్వర్, చారీ,యోచన, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నక్క శ్రీకాంత్, రాంసాగర్ లక్ష్మణ్, ముకుంద,పద్మావతి,సంస్కృతిక కార్యదర్శిలుగా- స్వామి డప్పు, సంబరాల బాలు,కందుకూరి బ్రహ్మ చారీ,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సమావేశంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, శేఖర్ సగర, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విక్రమ్ గౌడ్, శ్యాం కుర్మా, తారకేశ్వరి, సుజాత, తదితరులు పాల్గొన్నారు

# నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో 5 రోజుల వర్క్‌షాప్ ముగింపు



**మేడ్చల్- జూలై 29:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్జిల్లాగుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడ లోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎఐ సైబర్ సెక్యూరిటీ పై నిర్వహించిన 5 రోజుల వర్క్షాప్ కు విశేష స్పందన లభించింది. కంప్యూటర్ సైన్స్ (ఏఐ, ఎంల్) విభాగం వారు ఈ వర్క్ షాప్ ను నిర్వహించారు. రిసోర్సు పర్సన్‌గా ఇండియన్ సర్వర్స్ సీఈఓ డి.సాయి సతీష్ హాజరై మాట్లాడుతూ సైబర్ ప్రపంచంలో నేటి సవాళ్లు, ఎ ఐ ఆధారిత సైబర్ భద్రత పరిష్కారాల అవసరం, ఎ ఐ వేగంగా, సమర్థంగా ముప్పులను గుర్తించటం, యూజర్ ప్రవర్తన విశ్లేషణ, ఆటోమేటెడ్ రిస్పాన్స్, రియల్-టైమ్ ఫిషింగ్ డిటెక్షన్, మాల్వేర్ ఎనాలిసిస్, అనామలీ డిటెక్షన్లో ఎఐ ఉపయోగాలపురిత అభివృద్ధి, వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ వర్కషాప్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం అందడంతో పాటు భద్రతపై అవగాహన పెరిగగుతుందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని, సాంకేతిక విజ్ఞానం వల్ల ప్రపంచాన్ని సురక్షితంగా, అభివృద్ధి దిశగా నడిపించగలమని ఆశిస్తున్నాని కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా. ఏ మోహన్ మాట్లాడుతూ, నూతన సాంకేతికజ్ఞానం లో అవగాహన పెంపొందించడంలో నరసింహారెడ్డి కళాశాల విశేష కృషి చేస్తోందని. ఈ ఐదు రోజుల ఎ ఐ, సైబర్ సెక్యూరిటీ వర్కషాప్ విద్యార్థులకు ప్రాథమిక అంశాలనుంచి ప్రస్తుత పరిశ్రమ అవసరాల వరకు పూర్తిస్థాయిలో అవగాహనను అందించిందని, టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నిరంతరం ప్రాక్టికల్ స్కిల్స్ అందుకోవాలని తెలిపారు. నరసింహారెడ్డి కళాశాలలో నిర్వహించిన ఐదు రోజుల ఎ ఐ, సైబర్ సెక్యూరిటీ వర్కషాప్ విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిందన్నారు. డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ భద్రతల ప్రాధాన్యం రోజురోజుకీ పెరుగుతోందని, ఈ తరహా వర్కషాప్లు విద్యార్థులకు ప్రాక్టికల్గా నైపుణ్యాలు అభ్యసించేందుకు, పరిశ్రమ అవసరాలను తెలుసుకునేందుకు సహాయపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా. ఏ మోహన్ , ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం ,ఏఐ ఎంల్ విభాగాధిపతి ప్రొ. వరప్రసాద్ , కోఆర్డినేటర్స్ డా. ధరావత్ భద్రు, రూప రాణి వివిధ విభాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్ మైకేల్ స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



**అల్వాల్, నవభూమి ప్రతినిధి- జూలై 29** : అల్వాల్ పట్టణ పరిధి జొన్న బండలోని సెంట్ మైకేల్ స్కూల్ వద్ద మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చదువుతున్న తమ పిల్లలను గాలి ఆడని సెల్లార్లో కూర్చోబెడుతున్నారని, ఏర్ పర్ఫ్యూమర్స్ పెట్టి ఆక్సిజన్ అందిస్తున్నారని. దీంతో పిల్లల అనారోగ్యాల పాలవుతున్నారని ఆందోళన చేపట్టారు. అడ్మిషన్స్ అప్పుడు మంచి క్లాసు రూమ్ లు చూపెట్టారని, ఇప్పుడు సెల్లార్లు కూర్చోబెడుతున్నారని స్కూల్ యాజమాన్యంలో ప్రశ్నించారు. సరైన సమాధానం ఇవ్వకపోవడంతో స్కూల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని స్కూలు సీజ్ చేయాలని కోరుతున్నారు. స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యానికి తమ పిల్లలు బలికాకుండా చూడాలని కోరారు. ఇలా మోసపూరితంగా వ్యవహరించే స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని, అధికారులు తక్షణమే స్పందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి





**మేడ్చల్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపాలిటీ బాలాజీ నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పుట్ట బంగారం . గంగ స్నానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ . ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి నాయకులు సారా శ్రీనివాస్ గౌడ్. మంద సంజీవ రెడ్డి బుచ్చి రెడ్డి కొత్త రవి గౌడ్ . జగన్మోహన్ రెడ్డి . సారా మురళి గౌడ్ . బేతాళ నర్సింగ్ రావు . బండారి ఆంజనేయులు గౌడ్ మందాడి శ్రీనివాస్ రెడ్డి ఎండి నజీర్ . నర్ర పోచయ్య ముదిరాజ్ . లక్ష్మయ్య పొట్ల చెరువు శరత్ కూతాడి సాయిలు . ఆలయ కమిటీ చైర్మన్ బలరాం ముదిరాజ్ . ఆలయ కమిటీ సభ్యులు రవి కుమార్ ముదిరాజు మణిదీప్ ముదిరాజ్ . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాల పర్యటనలో ఆర్టీఐ కమిషనర్లు, మెదక్‌లో అవగాహన సదస్సులు

### ■ జిల్లాల పర్యటనలో కమిషన్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, జూలై29-** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస్ రావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, మోహిసిన్ పర్వీన్, మెర్ల వైష్ణవి మెదక్ జిల్లా కేంద్రంలో మంగళవారం పలు సమావేశాలను నిర్వహించారు. ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం తో కూడిన చట్టంలో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలి. పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచన. మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లు, పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు ,నిధుల వినియోగం ,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారు రాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు. 136 దేశాలలో అమలులో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్ధకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయ ని తెలిపారు ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ షాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ ఆక్ట్ దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు ద్వారా కేసులను పూర్తిగా పరిష్కరించవచ్చున్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.







# విద్యార్థి దశలోనే, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### ■ కెప్టెన్ సాయి కుమార్, లక్ష్మి అన్నపూర్ణ చింతలూరి

**మేడిపల్లి, నవభూమి, జూలై 29-** బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ లో విద్యార్థి నాయకుల అధికార సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెప్టెన్ సాయి కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు లక్ష్మి అన్నపూర్ణ చింతలూరి హజరయ్యారు. కార్యక్రమాన్ని దీప ప్రజ్వలనతో ప్రారంభించి విద్యార్థి నాయకులు గౌరవ వందనంతో అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథులు సాయి కుమార్ మాట్లాడుతూవిద్యార్థి నాయకులను అభినందించారు. ప్రతి కార్యక్రమం వ్యక్తిత్వాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేలా ఉండాలని తెలిపారు. మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని తెలిపారు. లక్ష్మి అన్నపూర్ణ చింతలూరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు, క్రమశిక్షణ మంచి మార్గంలో వెళ్ళేలా పాటుపడాలని తెలిపారు. విద్యార్థి నాయకులుగా తీసుకున్న బాధ్యతలో ఎంతో విలువ ఉందని తెలియజేశారు. ఈ సందర్భముగా పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ నాయకులు ఆదర్శంగా ఉండాలన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ తనూజ, విద్యార్థులతల్లిదండ్రులు హాజరైనారు



## శ్రీ గోదా సమేతరంగ నాయక స్వామి కళ్యాణంలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని శ్రీ గోదా సమేత రంగనాయక స్వామి ఆలయంలో జరిగే కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గోదాదేవి సమేత మన్నారు రంగనాయకస్వామి దేవాలయంలోని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా ఘటకేసర్ మండలం ఏదులాబాద్ లోని రంగనాథ స్వామి వారి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా దేవాలయన్ని సందర్శించి గోదాదేవి రంగనాయక స్వామి వారిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శనం చేసుకున్న మెడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మాజి ఎంపీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిజెపి సిపియర్ నాయకులు గోంగళ్ళ బాలేష్, మాజి వార్డు సభ్యులు బిజెపి ఉపాధ్యక్షులు బేల సురేష్, స్థానిక బిజెపి నాయకులు లక్ష్మణ్, మహేష్, బాలు యాదవ్, ఉదయ్ మల్లేష్ ముదిరాజ్ జగదీష్, వేంకటేశ్, స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణలో సింగరేణి చైర్మన్ బలరాంను ఆదర్శంగా తీసుకోవాలి

**కొత్తగూడెం జులై 29 నవభూమి ప్రతినిధి:** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో మొక్కలు నాటి పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ పారిశ్రమకంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో అంతే స్థాయిలో కాలుష్యం పెరుగుతోందని, వాహన కాలుష్యం వల్ల పర్యావరణానికి ఏ విధంగా హాని జరుగుతుందో ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని రానున్న తరాలకి మనం ఇచ్చే బహుమానం అన్నారు.

# రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

■ **బీసీలకు బీజేపీ అన్యాయం చేయొద్దు:తాండూరు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** బలహీనవర్గాలకు బిజెపి అన్యాయం చేయవద్దు, 42 శాతం రిజర్వేషన్ బిల్లును క్లియర్ చేయండి, ఢిల్లీకి వస్తున్నాం ప్రైవేటు విద్యాసంస్థలు పోటీ పడలేని రీతిలో ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నాం రాష్ట్రంలో ప్రతి కుటుంబం గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.. ప్రజా ప్రభుత్వం వచ్చిందని ప్రజలు సంబురాలు చేసుకుంటున్నారు వికారాబాద్ జిల్లాలో 74 శాతం మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వినియోగించుకుంటున్నారు ఇందిరమ్మ ఇంటి బిల్లుల గురించి ఆందోళన అవసరం లేదు ప్రతి వారం చెల్లిస్తాం బలహీన వర్గాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం అభిమానం ఉన్న 42 శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే క్లియర్ చేయాలి, బలహీన వర్గాలకు అన్యాయం చేయవద్దు, బిల్లు ఆమోదం కోసం యావత్ క్యాబినెట్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఢిల్లీకి వస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలోని బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం పెట్టి ఆమోదింప చేశామని తెలిపారు. ఆ తీర్మానాన్ని గవర్నర్ భారత రాష్ట్రపతికి పంపారని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి బిల్లుల గురించి ఎటువంటి ఆందోళన అవసరం లేదు మీరు కట్టుకున్న కొద్ది ప్రతి వారం బిల్లులు చెల్లిస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఇళ్ల గురించి పట్టించుకోలేదన్నారు, ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే వడివడిగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లను 22,500 కోట్లతో నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దు అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం, వికారాబాద్ జిల్లాలో మొత్తం 2.10 లక్షల మంది విద్యుత్ వినోదారులు ఉండగా ఇందులో 1.57 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును వినియోగించుకుంటున్నారు, అంటే మొత్తం వినియోగదారుల్లో 74 శాతం మంది ఉచిత విద్యుత్ ను వాడుకుంటున్నారని తెలిపారు. ఉచితంగా కరెంటు వాడుకుంటున్న వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల బిల్లులను విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని తెలిపారు. ప్రైవేటు సంస్థలు కూడా పోటీ పడలేని రీతిలో విద్యారంగాన్ని తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు. మీ పిల్లల బాధ్యత మాది, అందుకే ఆషామాషీగా కాకుండా ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక్కో పాఠశాలను 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 నియోజకవర్గాల్లో వీటిని నిర్మిస్తున్నట్టు తెలిపారు. పాఠశాల అంటే తలుపులు లేకుండా, బోధన సిబ్బంది లేకుండా, తడికల తో కాకుండా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ఒక గేమ్ చెంజర్ కాబోతుంది అన్నారు. ప్రజల గుండె చప్పుళ్లను విని వారి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం యావత్ క్యాబినెట్ కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్తగా పెళ్లయిన వారు, రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు కావాలనుకునేవారు దశాబ్ద కాలం పాటు ఎదురుచూసి చూసి అలసిపోయి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుంటేనే రేషన్ కార్డులు వస్తాయని భావించి రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ప్రజలు కోరుకున్నట్టు కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పులు చేర్పులు మొదలుపెట్టామని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి వారికి సన్నబియ్యం అందుతుందని తెలిపారు. బహిరంగ మార్కెట్లో కిలో 55 రూపాయల చొప్పున ఉన్న సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, కుటుంబంలోని ప్రతి సభ్యునికి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నామని వివరించారు.

95 లక్షల కుటుంబాలు కేవలం రేషన్ కార్డుకే కాకుండా పది లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్య సదుపాయం పొందే అవకాశం కల్పించాం అన్నారు. మహిళలు గత పది సంవత్సరాలు వడ్డీ లేని రుణాలు కోల్పోయారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారి గురించి ఆలోచన చేసి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు పోతున్నామని వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇప్పించి తద్వారా మహిళలకు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గురించి ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇంట్లో వృద్ధులు ,వికలాంగులు ఉంటే చేయూత పెన్షన్ కుటుంబ సభ్యులందరికీ సన్న బియ్యం, బియ్యం వండుకునేందుకు 500కే గ్యాస్, పిల్లలు చదువుకునేందుకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో స్కూల్స్, ఉన్నత చదువులు చదువుకునే వారికి ఫీజు రియంబర్స్మెంట్, విదేశాల్లో చదువుకుంటాం అంటే ఓవర్సీస్ స్కాలర్షిప్ భూమి లేదు అంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12,000 ఇలా ప్రతి కుటుంబం గురించి ఆలోచించి ప్రణాళికా ప్రకారం పనిచేసుకుంటూ ముందుకు పోతున్నామని తెలిపారు. కాగ్నా నది నీరు వృధా పోకుండా ఎత్తిపోతల పథకంకావాలని అడిగారు పరిశీలిస్తాం, చిలకల వాగుతో తాండూరు పట్టణం ముంపునకు గురవుతుందని విజ్ఞప్తి చేశారు ఈ సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు.









## నాగమ్మ పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరి ఉండాలి





**కుత్బుల్లాపూర్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలో లెనిన్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ నాగ ఎల్లమ్మ తల్లి పోచమ్మ తల్లి అమ్మవారి ఒడిబియం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన బీజేపీ నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, భరత్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు రవి చారి, నిరంజన్, రంగారావు, మురళి, ఎల్లేష్, శివ, సాయి, కుమార్ బస్తీ వాసులు తదితర నాయకులు పాల్గొన్నారు

## సంక్షేమ సంఘాలకు తమ వంతు సహకారం

### కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని శ్రీ బాలాజీ ఎంక్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కొత్త కమిటీ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ పద్మ రావు ఆధ్వర్యంలో ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను హన్మంతన్న శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీలఅభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి తాను కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ ఎస్ రాజు, అంజయ్య గౌడ్, ప్రసాద్ రాజు, వర్ధిరెడ్డి జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నారాయణ శివకాంత్, ఆదిత్య పాపినేని, కమిటీ కోఆర్డినేటర్ శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆలయ పరిసరాల్లో ఫ్లెక్సీల నిషేధం

### బోడుప్పల్ బోనాల పండగ దృష్ట్యా కమీషనర్ ఆదేశాలు

**మేడిపల్లి, నవభూమి, జూలై 29-** ఆదివారం రోజున జరగబోయే బోడుప్పల్ బంగారు మైసమ్మ బోనాల పండగ సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునే భక్తులకు అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటుపై నిషేధం విధించినట్లు బిఎంసి కమీషనర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయం నుండి చుట్టూ సుమారు వంద మీటర్ల వరకు ఎలాంటి ప్రకటనలు, ప్రచారాలకు అనుమతి లేనట్లు తెలిపారు. అధికారులు జారిచేసిన ఆదేశాలు పాటిస్తూ, సహకారం అందిస్తూ ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు.

## నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి సాగునీటి విడుదల

# 18 ఏళ్ల తర్వాత జూలైలోనే జలవితరణ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** ఏ నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారిగా 18 సంవత్సరాల తర్వాత జూలై నెలలోనే సాగునీటి విడుదల ఏ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం ఏ రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాము. పూడిక తీస్తాం-రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు . మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు.సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు.

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.











# రియంబర్స్‌మెంట్‌ను రూ.70 వేలకు పెంచాలి

## ■ ఉన్నత విద్యామండలికి స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం వినతి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 29:** రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచకూడదని, ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రూ.70 వేలకు పెంచాలని విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రతినిధులు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్, దుర్గ ప్రసాద్, ధనుంజయ్ తదితరులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్సరం కమిటీని ఏర్పాటు చేసి ఫ్యాక్ట్ ఫైండింగ్ రిపోర్ట్‌ను పరిశీలించాలని, అలాగే టీఏఎఫ్ఆర్సీకి నకిలీ డేటాను అందిస్తున్న కొందరు ప్రైవేట్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ చదువులు మరింత చేరువ కావాలంటే ఫీజు పెంపు ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న రీయింబర్స్‌మెంట్ రూ.35 వేలు సరిపోవడం



లేదని, దాన్ని రూ.70 వేలకు పెంచాలని వారు కోరారు. విద్యార్థుల వినతిపై స్పందించిన చైర్మన్ బాలకిష్టారెడ్డి, ప్రస్తుతం ఫీజు ప్రక్రియపై కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏ కాలేజీకి కూడా ఫీజు పెంపునకు అవకాశం ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ఆందోళనలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తనుజ్, ఆనంద్, నితిన్, చందు, అశ్విన్, దీపక్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మొహమ్మద్ మహమూద్ నియామకం



**కుత్బుల్లాపూర్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి)** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సోషల్ మీడియా కోఆరినేటర్‌గా మొహమ్మద్ మహమూద్‌ని నియమించిన సందర్భంగా వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మధ్యదాపూర్వకంగా కలవగా హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలను పరిశీలించిన కమిషనర్, ఎంఆర్‌ఓ



**మేడ్చల్- జూలై 29:(నవభూమి ప్రతినిధి)** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడ గ్రామాన్ని మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్, మేడ్చల్ తహసిల్దార్ భూపాల్, డీఈ దుర్గాప్రసాద్ సందర్శించారు. రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా పరిశీలన చేశారు. గ్రామంలో ఇప్పటికీ పలు అభివృద్ధి పనులు అవసరమని గుర్తించి, వీటిని తక్షణమే ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్ ముదిరాజ్ , చింతల భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు చింతల లావణ్య హరిబాబు పాల్గొన్నారు

## జహీరాబాద్ కాంగ్రెస్ కమిటీల కసరత్తు పూర్తి: బండి రమేష్

### జాబితా అందజేత



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 29:** జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించి గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. పార్టీ నామినేటెడ్ పోస్టులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లతో కూడిన జాబితాను జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సిద్ధం చేశారు. గాంధీభవన్‌లో జరిగిన కీలక సమావేశంలో బండి రమేష్ ఈ జాబితాను ఏఐసీసీ పరిశీలకురాలు, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు. త్వరలో ఈ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల నియామకాలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## కేరళలో రాణించిన తెలంగాణ బాలిక ప్రతిక్షకు సన్మానం

■ చిన్నారికి అభినందనలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 29:** కేరళలో ఈ నెల 26న జరిగిన అఖిల భారతీయ శాస్త్రీయ నృత్య పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి తెలంగాణకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన చిన్నారి ప్రతిక్షను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లోని ఎల్లమ్మబండలో నివాసముంటున్న ప్రతిక్షను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిక్ష గురువు, శ్రీ మానసా స్కూల్ ఆఫ్ డాన్స్ నిర్వాహకురాలు ప్రణవి మేడంకు జగదీశ్వర్ గౌడ్ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ 124వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, జి. రవి, నాగయ్య, రాందాస్ గౌడ్, దేవేందర్, జంగా రెడ్డి, ప్రవీణ్, వరలక్ష్మిలతో పాటు టీం పట్వారీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల వయస్సులో బూస్టర్ షాట్లు అవసరం

# రోగనిరోధక శక్తి పెంపునకు కీలకం

**ఖైరతాబాద్ జూలై 29 (నవభూమి ప్రతినిధి)** భారతదేశం, ఇటీవలి కాలంలో చిన్న పిల్లలకు టీకా కవరేజ్ పరంగా గణనీయమైన విజయాన్ని సాధించింది, బాల్యంలోనే టీకాలు ఎక్కువగా తీసుకోవడం కనిపిస్తోంది. అయితే, ప్రజారోగ్య నిపుణులు టీకా షెడ్యూల్‌లో ఒక కీలకమైన విండో తరచుగా గుర్తించబడదని, డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్ (డిటిపి), పోలియో యొక్క బూస్టర్ మోతాదు 4-6 సంవత్సరాలలో సిఫార్సు చేయబడిందని గుర్తు చేస్తున్నారు. చిన్న వయసులో అందించబడిన టీకాల వల్ల కలిగే రోగనిరోధక శక్తి, ప్రారంభ సంవత్సరాల్లో బలంగా ఉన్నప్పటికీ, కాలక్రమేణా తగ్గుతుంది. ఒక చిన్నారి పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే సమయానికి, ఈ వ్యాధులకు వ్యతిరేకంగా వారి యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. 4-6 సంవత్సరాల వయస్సు అనేది పిల్లలకు టీకాల నుండి రక్షణ తగ్గడం ప్రారంభించే వయసని శాస్త్రీయంగా గుర్తించబడింది అని లిహైదరాబాద్‌లోని కిమ్స్ కడెల్స్ క్లినికల్ డైరెక్టర్, చీఫ్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్ వెల్లడించారు.లి ఈ దశలో డిటిపి పోలియో బూస్టర్‌లను అందించడం ద్వారా రోగనిరోధక శక్తిని పునర్నిర్మించగలము. పిల్లలు పాఠశాల వాతావరణంలో తోటివారితో క్రమం తప్పకుండా కలుసుకోవటం ప్రారంభిస్తారు. తద్వారా వ్యాధుల బారిన పడేందుకు అవకాశం ఉంది. ఈ కాంబినేషన్ టీకాలు ఒకే షాట్‌లో బహుళ వ్యాధుల



నుండి రక్షణను అందిస్తాయి " అని అన్నారు. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (%చీఖా%) 6, 10 14 వారాల వయస్సులో డిటిపి టీకాను, ఆ తర్వాత 16%-%24 నెలల వయస్సులో బూస్టర్‌ను 6 14 వారాల వయస్సులో 2 పాక్షిక మోతాదుల పోలియోను సిఫార్సు చేస్తుంది. టీకా వేయడం అనేది ఒక సారి మాత్రమే జరిగే పని కాదు - ఇది ఆరోగ్యంగా ఉండటానికి మనం అనుసరించాల్సిన విధానం. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి టీకా వేయించటం ఉత్తమ మార్గాలలో ఒకటి.

**డా:బాబు మదర్కర్ క్లినికల్ డైరెక్టర్ చీఫ్ నియోనాటాలజిస్ట్ కిమ్స్ కుడిల్స్ హైదరాబాద్**

# గ్రూప్-3 రోస్టర్ విధానాన్ని సవరించాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 విధానంలో రోస్టర్ విధానం రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి జాతీయ మాల మహానాడు సిద్దిపేట జిల్లా కమిటీ పక్షాన మెమోరండం ఇవ్వడం జరిగింది వర్గీకరణ వల్ల మాలలు విద్యా ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని గ్రూప్ శ్రీ లో మాలలతో పాటు మరో 25 కులాలకు అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి ప్రభుత్వం గ్రూపు 3 లోని కులాలకు న్యాయం జరిగేలా చూడాలని నోటిఫికేషన్లో ఒక్క ఉద్యోగం కూడా గ్రూప్ 3 కి కేటాయించబడలేదంటే మాలలపై ప్రభుత్వం ఏ స్థాయిలో కుట్ర చేసిందో దీన్ని చూస్తే అర్థమవుతుంది అందుకే రాజ్యాంగం కల్పించిన 15శాతంవిద్యా ఉద్యోగ అవకాశాలలో మాలలను ఐదు శాతానికి పరిమితం చేయడంతో పాటు 22, 41వ రోస్టర్ పాయింట్ ను కేటాయించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా మాలలను అణిచివేసే విధానం సరైనది కాదని



అలాగే ఈ డబ్ల్యూ ఎస్ అగ్రవర్ణ పేదలు 3 శాతం ఉన్న వారికి 10 శాతం ఇవ్వడం వల్ల మిగతా అణగారిన కులాల రిజర్వేషన్ నష్టపోతున్నారు దానిని సవరించి పాత పద్ధతిని కొనసాగించాలని కోరడం జరిగింది కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు రాష్ట్ర నాయకులు %డ% జిల్లా బాధ్యులు కోదాది శ్రీనివాస్. ర్యాకం శ్రీరాములు. బుట్టి సత్యనారాయణ. వెన్న రాజు. ఎలుక దేవయ్య. అల్లిబిల్లి నర్సింగరావు. ఆస బాబు. ఆరె కిశోర్. ఆరుట్ల బాలయ్య. పోతుల మోహన్.సొల్లు రాజు. జిల్లా మీడియా సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రబ్బర్ కంపెనీలో పేలుడు

### తప్పిన పెను ప్రమాదం



**మేడ్చల్ - జూలై 29,:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ పరిధి పారిశ్రామిక వాడ లోని ఎస్. ఆర్.హెచ్ రబ్బర్ కంపెనీలో పేలుడు సంభవించింది. దీనివలన పెను ప్రమాదం తప్పింది. పైపుల తయారీ సమయంలో సేఫ్టీ వాల్ పనిచేయకపోవడంతో పేలుడు సంభవించింది. దాదాపు 20 మంది కార్మికులు పనిచేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. పేలుడు దాటికి వస్తువులు 150 మీటర్ల దూరం చెల్లాచెదరుగా పడిపోవడంతో పక్క కంపెనీ పాక్షికంగా దెబ్బతింది.వరస ఘటనలు జరుగుతుండడంతో కార్మికుల భద్రతపై కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

## ఓపెన్ నాలా పనులను పరిశీలించిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ - జూలై29:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలో మహాదేవపురం లో అధికారులతో కలిసి ఓపెన్ నాల పనులను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, సిద్ధార్థ నాయుడు, వెంకటేశ్వర రెడ్డి, రాధాకృష్ణ, రంగారావు, కాలనీవాసులు పాల్గొన్నారు

## ఫుట్ పాత్ కబ్జా చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి

### ఆటో స్టాండ్ జోలికొస్తే సహించేది లేదు: ఆటో జేఏసీ నాయకులు శంకర్

**భద్రాచలం జూలై 29 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం కాలేజీ గ్రౌండ్ కి ఆనుకొని ఉన్న ఫుట్పాతులు ఆక్రమణకు గురవుతున్నాయి అని ఆటో యూనియన్ చేసిన నాయకులు శంకర్ విలేకరుల సమావేశంలో ఆవేదన చెందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారు పబ్లిక్ టాయిలెట్లు నిర్మించడం జరిగింది. దానికి ఆనుకుని ఉన్న స్థలం ఆక్రమణకు గురైంది ఈ క్రమంలోనే కొన్ని సంవత్సరాలుగా ఆటో స్టాండ్ అడ్డాగా ఉన్నటువంటి ఆటో కార్మికులు. ఆక్రమణ గురైన స్థలాన్ని కాపాడాలని ఎన్నిసార్లు గ్రామపంచాయతీ ఈవో కి. సబ్ కలెక్టర్ కి విన్నవించుకున్న అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా కబ్జా గురైన స్థలం ఖాళీ చేయించి బ స్ స్టాప్ నిర్మించాలని. లేనిపక్షంలో వివిధ పార్టీలు. సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజారత్నం,తదితరులు పాల్గొన్నారు

## బీసీ మహిళా వ్యవసాయ డిగ్రీ కాలేజీలలో

# ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

- జూలై 30 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం, ఆగస్టు 15 చివరితేది, ఇఎపిసెట్, 2025లో అర్హత సాధించినవారికే అవకాశం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ బీసీ గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ కొరకు ఈనెల 30వ తేదీ నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి ఆగష్టు 15 చివరితేదీ ఇఎపిసెట్-2025లో అర్హత సాధించిన వారికి అవకాశం సంస్థ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ఈనెల 30వ తేదీ నుంచి ఆన్ లైన్ %https://mjptbcwreis.telangana.gov.in, https://ug.mjptbcwreis.net లో దరఖాస్తు చేసుకోవాలని సంస్థ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇఎపిసెట్- 2025 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్లైన్ https://mjptbcwreis.telangana.gov.in, https://ug.mjptbcwreis.net ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. వనపర్తి, కరీంనగర్ లో ఉన్న మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థినీలు ఆగష్టు 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇఎపిసెట్-2025 ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంకు, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థినీలకు సీట్లు కేటాయిస్తామని, ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి, భోజన సదుపాయాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. సీటు సాధించిన విద్యార్థినీలు కాలేజి హాస్టల్ లోనే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న విద్యార్థినీ తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1,50,000/, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి వార్షిక ఆదాయం రూ.2,00,000/- మించని విద్యార్థినీలు మాత్రమే అర్హులని తెలిపారు . సీట్ల కేటాయింపులో ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంకు, రిజర్వేషన్లు పరిగణనలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేయడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు. బడుగు సైదులు, ఐఎఫ్ఎస్, కార్యదర్శి, మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్.

## అల్వాల్లో భారీ బందోబస్తు మధ్యన

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం తులం బంగారం కూడా ఇవ్వాలి
- మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూలై 29:** పేదింటి ప్రతి ఆడ కూతురు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని వారి తల్లిదండ్రులకు పెళ్లి భారం కావద్దని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చారని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . మంగళవారం అల్వాల్ తహసీల్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తహసిల్దార్ రాములు, కార్పొరేటర్లు అల్వాల్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి , వెంకటాపురం సబితా అనిల్ కిషోర్ గౌడ్ తాసిల్ అధికారులు నాయకుల మధ్య న 64 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 10 సంవత్సరాల క్రితం కొత్తగా వచ్చిన తెలంగాణలో పేదింటిలోని ఆడపిల్లకు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తరఫున కొంత ఆర్థిక సాయం అందించాలని ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అని చెప్పారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కళ్యాణ లక్ష్మి పథకంలో అందిస్తున్న లక్ష 116 రూపాయలతో పాటు ఒక తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర ప్రభుత్వం వారి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు , మాజీ కార్పొరేటర్లు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైన







**అల్వాల్ తాసిల్ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు**

మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల దృశ్యం అల్వాల్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు . అల్వాల్ తహసిల్ కార్యాలయం ముందు కల్యాణ లక్ష్మి చెప్పుల పంపిణీ సందర్భంగా ముందుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాయకులు కార్యకర్తలు కన్నా పోలీసుల అధికంగా బందోబస్తు పాల్గొన్నారు .

## అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ, బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి సాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నారని మంగళవారం వెంకట సాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసారు.ఈ మేరకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు.ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని శాంక్షన్ అయినటువంటి బాక్స్ కల్వర్టు కూడా త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తాను అని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో బిఆర్,ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు,సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్,ఆర్.గోవింద్, ఏ,విజయేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ గౌడ్,అశోక్, నవీన్, కీర్తి,చారి, సయ్యద్,చారి, తదితరులు పాల్గొన్నారు



# నిధులు మంజూరు చేయాలి: జోనల్ కమిషనర్‌కు వినతి



**ఉప్పల్ -నవభూమి:** నాచారం డివిజన్ సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసిన వినతి పత్రం అందజేసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్.నాచారం డివిజన్ లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది.నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు.హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుట. రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము.పి ఎస్ టి కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని.బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై. పటేల్ కుంట చెరువు సుందరీ కరణ,అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. పైన తెలిపిన అన్ని అభివృద్ధిపనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు

# నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్- జూలై 29:(నవభూమి ప్రతినిధి)-** రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ "నాగ దేవత ఆలయం" లో నిర్వహించిన నాగదేవత కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అత్యంత శుభదినమైన నాగుల పంచమి పర్వదినాన నిర్వహిస్తున్న ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురాగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, ఖాదర్, ఓంకార్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, బంటి సాయి కిరణ్, రమ్మీ, అల్లావుద్దీన్, మహిళా అధ్యక్షురాలు తారక రాణి, భారతి, ఈశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ చారి, ఉదయ్ గంజి, సురేష్.ఎ, వరలక్ష్మి, శ్రీకాంత్, వినోద్, జయంత్, శ్రీకాంత్.కె, నాగరాజు, బస్తీ వాసులు కొండ శ్రీకాంత్, యశ్వంత్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**రుద్రంపూర్ జూలై 29 నవభూమి:** కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో ఉన్న మంత్రి పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు సభ్యులు శ్రీరామ సహాయం రఘురాం రెడ్డి ద్వారా మంజూరి చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి

- స్థానికంగా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తా
- అల్వాల్ తహసిల్దార్ రాములు
- సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి
- కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్
- యువతను విద్య వైపు ప్రోత్సహించాలి
- అల్వాల్ ఎస్ఐ మల్లేశం







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 29:** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అంచలంచెలుగా సమస్యలు తీర్చడానికి ప్రయత్నిస్తున్నామని అల్వాల్ మండల తహసిల్దార్ ఎస్ రాములు చెప్పారు . మంగళవారం వెంకటాపురం 135 డివిజన్ లోని యాదమ్మ నగర్ కమ్యూనిటీ లోని గుమ్మడి చారిటబుల్ ట్రస్ట్ చంద్ర కిరణ్ మెమోరియల్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం లో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో యాదమ్మ నగర్ వాసులు తమ ముందు ఉంచిన సమస్యలన్నింటినీ అంచలంచెలుగా పరిష్కరిస్తానని చెప్పారు. ఇందులో ప్రధానంగా యాదమ నగర్ లో పాఠశాలలో తర్వాత తరగతి గదుల సమస్య ఉందని, డ్రైనేజీ సమస్య ఉందని, ఇంకా సుమారు ఒక 60 మందికి ఇంటింటికి విద్యుత్ కలెక్షన్ సమస్య ఉందని బస్సులు వాసులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు . వాటిపైన స్పందించిన అల్వాల్ మండల తహసీల్దార్ రాములు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి బస్తీ వాసులు సహకరించాలని ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న కారణంగా ఇంకా అందరివాడు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ చెప్పారు . యాదమ్మ నగర్ లో ఒక 60 నివాసాల వారికి విద్యుత్ కనెక్షన్ల సమస్య ఉందని దానిని పరిష్కరించడానికి మండల తహసీల్దార్ కూడా సహకరించాలని కోరారు. దీంతోపాటుగా విద్యార్థులకు స్థానిక స్కాలర్షిప్ లతోపాటు విదేశీ విద్యకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న స్కాలర్షిప్ల పైన కూడా అవగాహన కల్పించాలని సబితా అనిల్ కిషోర్ గౌడ్ కోరారు. విద్య తోటే ప్రతి వ్యక్తికి వికాసం వస్తుందని అల్వాల్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేశం చెప్పారు. బస్తీల్లో కుటుంబంలో సమాజంలో శాంతి భద్రతలు ఎంతో అవసరం అని ఆయన చెప్పారు. ఒక దశలో ప్రజలందరూ తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి అధికారుల చుట్టూ తిరిగే వారిని కానీ పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అధికారులే మీ దగ్గరికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారని చెప్పారు. ప్రతి కుటుంబంలో బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులే బస్తీలు కాలనీలో చుట్టు తిరుగుతున్నారని ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . పేద బడుగు వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజ్గిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు దుంపల శరణగిరి చెప్పారు. మౌలాలిలో బోనాల సందర్భంగా జరిగిన దళితులను కులం పేరుతో దూషిస్తే వారి పైన చట్టరీత్యా కేసులు నమోదు చేయించామని చెప్పారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రాంతాలవారీగా సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని శరణగిరి చెప్పారు . కార్యక్రమంలో యాదమ్మ నగర్ వాసులు స్వామి, మధు సితార , రాము, రాజు నాయక్, బాల నరసింహా, మునియా నాయక్, సుధాకర్, రమేష్ తో పాటు

కార్యక్రమం లో వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, అల్వాల్ మండల్ తాసిల్దార్ రాములు, డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి, అల్వాల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేశం, %ూూజణూ% తులసి,
సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ దినేష్
అల్వాల్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమ్యశ్రీ, %ూఎ క్ూూశ్ఖు ూూష్ ఎవఎ-ఎవతీ% శరణ్ గిరి యాదమ్మ నగర్ బస్తీ వాసులు

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

- గుర్తు తెలియని కారుతో ఢీ కొట్టి పరారీ
- తండ్రి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసిన కూతురు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,జూలై 29:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జేఎన్‌టీయూ) సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆటో బోల్తా పడటంతో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు దాసరి భీమన్న (62)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు జిల్లా, తారపురానికి చెందిన దాసరి భీమన్న, భార్య రాయచూర్‌లో పనికి వెళ్లడంతో నెలరోజులుగా కూకట్ పల్లిలోని వాసంతినగర్ కాలనీలో ఉంటున్న కుమార్తె రజోలి అనసూయ ఇంట్లో ఉంటున్నాడు. భీమన్న రాత్రిపూట ఆటో నడుపుతాడు. మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఇంటి నుంచి ఆటో (టీఎస్ 34టీ7370)లో బయలుదేరాడు.

సుమారు 3:15 గంటల ప్రాంతంలో కూకట్ పల్లి వైపు నుంచి వచ్చి, పిల్లర్ నంబర్ 732 వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా, జేఎన్‌టీయూ వైపు నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం భీమన్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఆటో భీమన్నపై పడింది. చుట్టు పక్కల వారు ఆటోను పైకి లేపడంతో, భీమన్న తన ఆటోను రోడ్డు పక్కకు నెట్టుకుంటూ వెళ్లి నిలిపి, అక్కడే ఆటోలోనే కూర్చుండిపోయాడు.

అంతర్గత గాయాలు కావడంతో ఆసుపత్రికి వెళ్లలేదు. ఉదయం 8 గంటల ప్రాంతంలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసులు పిల్లర్ నంబర్ 734 వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న ఆటోను గుర్తించారు. ఆటోలో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండటంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది పరిశీలించి అప్పటికే భీమన్న మరణించినట్లు నిర్ధారించారు.

దీంతో ట్రాఫిక్ పోలీసులు కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు మృతుడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుమార్తె రజోలి అనసూయ తన తండ్రి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వాహనంకు చెందిన డ్రైవర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్: సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్ జూలై 29: (నవభూమి ప్రతినిధి,)** పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని దిశానిర్దేశం చేశారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని మార్గనిర్దేశం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని.. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. జూపార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు

## హైడ్రా మళ్లీ దూకుడు.. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జాదారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారంసింగ్. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్. 5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మా లక్ష్యం దార్శనికతలో సర్వ్ సేఫ్

### ■ ఫుడ్ ప్రాజెక్టు కింద వీధి ఆహారం విక్రేతలు పరిశుభ్రత శిక్షణ సెషన్లు

**కుత్బుల్లాపూర్ - జూలై 29:(నవభూమి ప్రతినిధి,)** నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా గత 26 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఉన్న వీధి విక్రేతలతో కలిసి పనిచేస్తోంది. మా లక్ష్యం దార్శనికతలో 'సర్వ్ సేఫ్ ఫుడ్' ప్రాజెక్ట్ కింద వీధి ఆహార విక్రేతలకు పరిశుభ్రత శిక్షణా సెషన్‌లను నిర్వహిస్తాము, ఇది వీధి ఆహార విక్రేతలకు పోఓఎస్ టాక్ఎసి సర్టిఫికేట్‌ను అందిస్తుంది. ఈ శిక్షణ నెస్లే ఇండియా ఎఫ్ ఎస్ఎస్ఏఐ తెలంగాణతో మద్దతు సహకారంతో ఉంటుంది. మంగళవారం కుత్బుల్లాపూర్ గాజులరాంరాం సరికిలో 100 మంది స్ట్రీట్ ఫుడ్ వెండోర్స్ కి ట్రెనింగ్ నిరూహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కుతాబుళ్లపూర్ డిప్యూటీ కమీషనర్ వి.నర్సింహ సర్ గాజులరామరంకమ్యూనికేషన్ ఎఫ్ఎస్ఓ లెష్మికాంత్ డిఫిఓ హరిప్రియ స్ట్రీట్ వెండోర్స్ నస్వి రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాన్ గారు నస్వి తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ ప్రకాష్ నస్వి తెలంగాణ ట్రెజరర్ డి శాంతకుమార ఫాస్టక్ ట్రనర్ గురునాథ్ దినుకర్ స్ట్రీట్ ఫుడ్ వెండోర్స్ పాల్గొన్నారు నస్వి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ లో నెస్లే ఇండియా ఎఫ్ఎస్ఎస్ఏఐతెలంగాణసహకారంతో హైదరాబాద్ 1000 స్ట్రీట్ ఫుడ్ వెండోర్స్ కి ట్రెనింగ ఇవ్వడం జరుగుతుంది 23.7.25 నాడు సుందరయ్య కేంద్రము బాగలింగపల్లి లో 200 27.7.25 నాడు కూకట్పల్లి లో. ముసపెట్ 100 చెందనాగర్ లో 28.7.25 లో100 కుత్బుల్లాపూర్-గాజులరామరం 29.7.2025నాడు 100 జరుగుతుంది30.7.25 నాడు పటంచుర లో ట్రెనింగ ఇవ్వడం జేరుగుతుందిహైదరాబాద్ సమీకరించడంలో ప్రతి ఆర్థిక వ్యవస్థలో వీధి ఆహార విక్రేతలు కీలక పాత్ర పోషిస్తారు. ఈ అనధికారిక రంగంలో ఉపాధి జ్ఞానం అభ్యాసం విక్రేతలు తమ శ్రమ శక్తి ద్వారా భారతదేశ సంపదకు గణనీయంగా దోహదపడతారని చూపించాయి, కానీ వారి ప్రయత్నాలకు అనుగుణంగా రాబడిని పొందలేదు. ఈ శిక్షణ ఆహార విక్రేతలకు ఒక వరం అవుతుంది హైదరాబాద్‌లో వీధి ఆహారం యొక్క సాధారణ పరిశుభ్రత పరిశుభ్రతను పెంచడంలో చాలా దూరం వెళ్తుంది.









## డిసెబులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగుల ఉచిత ఆపరేషన్స్



**ఖైరతాబాద్ జూలై 29 నవభూమి ప్రతినిధి-** రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారితో సమావేశం అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గారు,డిసెబులు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్ భాస్కర్ , డాక్టర్ కీర్తన యాదవ్ ప్రీటి ఫౌండేషన్ గోపాల్ సింగ్ ప్రమోద్.డిసెబులు ఫౌండేషన్ ద్వారా జరిగే ఈ గొప్ప కార్యక్రమం చాలా మంది వికలాంగులకి ఉపయోగపడుతుంది అని చైర్మన్ డాక్టర్ విజయ్ భాస్కర్ గారు తెలిపారు.అదే రోజు మహావీర్ వికలాంగుల సహాయ సమితి ద్వారా వికలాంగులకి ఆర్టిఫీషియల్ లింబ్స్, కాలిఫెర్స్,ట్రైసైకిలు ఇస్తారు అని తెలియచేశారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గారు మాట్లాడుతూ మాసాబ్ ట్యాంక్ లోని బ్లడ్ బ్యాంక్ నిర్మాణం గురించి, ప్రధాన మంత్రి జనరిక్ మెడిసిన్ గురించి వివరించారు.



## బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ.. రంగంలోకి కేసీఆర్

**హైదరాబాద్ జూలై 29: (నవభూమి ప్రతినిధి,)** బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ బీసీ నేతలతో కలిసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడానికి నయా ప్లాన్ చేశారు. ఆగస్టు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖరిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు. కాగా, బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో ఇవాళ(మంగళవారం జులై 29) బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగసు 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలిసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు.



## కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం







**(1 వ పేజీ తరువాయి)** సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని... నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని సీఎం సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. మార్గదర్శకాల రూపకల్పనలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాతబస్తీలో మెట్రో పనుల పరిస్థితిపైనా సీఎం ఆరా తీశారు. అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించబోమని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని అధికారులకు తెలిపారు. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా సీఎం సమీక్షించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హొటల్ నిర్మించాలని... పార్క్, మీరాలం ట్యాంక్ తోపాటు నగరాన్ని వీక్షించేలా హొటల్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి (హెచ్ఎండీఏ ఏరియా) కార్యదర్శులు ఇలంబర్తి, టి.కె.శ్రీదేవి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కే.శశాంక, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఇ.వి. నరసింహారెడ్డి, జేఎండీ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ నిలిపేయాల్సిందే..

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా రేవంత్ ప్రభుత్వంపై పోరాడాలని గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. గులాబీ నేతలతో ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఇవాళ(మంగళవారం, జులై 29) కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ మేరకు కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం, వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం రాజీలేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందేనని గులాబీ బాస్ ఆదేశించారు.

అందుకు బీఆర్ఎస్ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని కేసీఆర్ మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమం కాపాడటం... వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ తరపున క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ మీద

### మళ్లీ క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేద్దాం: కేసీఆర్

ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు తన్నీరు హరీష్‌రావు, జి. జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్ గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

కేసీఆర్ చేసిన కీలక సూచనలు..

తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడేందుకు స్వయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పాలనా విధానాలను అమలుచేయడం దుర్మార్గం.

కాంగ్రెస్‌ని నమ్మిన పాపానికి, తెలంగాణ రైతాంగానికి.. శాశ్వత అన్యాయం వడిగడుతున్న రేవంత్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరిని తీవ్రంగా ఎండగట్టాలి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీల ప్రయోజనాలను కాపాడేందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తహతహ లాడుతుండటాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని ఉద్దేశపూర్వకంగా పండబెట్టి.. వానాకాలం నాట్లు అయిపోతున్నా కూడా ఇంతవరకు రైతాంగానికి సాగునీరు అందించని రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలి.

కన్నెపల్లి పంప్‌హౌస్ దగ్గర గోదావరి జలాలను ఎత్తిపోయాలి. పంపులను ఆన్ చేయాలి. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపాలి.

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతులు వరి నాట్లు వేసుకుంటున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరం దీని మీద పోరాటాలు చేయాలి.

కాంగ్రెస్, బీజేపీ పరస్పరం ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. ఈ విషయం మీద గట్టిగా గులాబీ శ్రేణులు రెండు పార్టీలను నిలదీయాలి.

ఇప్పటికే ప్రజా సమస్యల మీద పోరాడేందుకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్న దిశగా.. మిగతా అన్ని అనుబంధ వ్యవస్థలను బలోపేతం చేసి వాళ్లను క్షేత్రస్థాయిలో పోరాటంలో ప్రజలతో మమేకం చేయాలని కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ దిశగా అభినందనీయమైన నిర్ణయాలు,

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 29:** పర్యావరణ పరిరక్షణపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తీసుకున్న చర్యలు విశాలదృష్టితో రూపొందించిన ప్రణాళికలు హైదరాబాద్ నగర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి (జాతీయ సలహాదారు పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి, ఛైర్మన్ లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్) పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ కోర్ సిటీ పరిధిలోని కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) వెలుపలికి తరలించాలని ఇచ్చిన ఆదేశాలు, కాలుష్యాన్ని నియంత్రించడంలో కీలకమైన అడుగులు. మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్, పాతబస్తీ మెట్రో విస్తరణ, నెహ్రూ జూ పార్క్ అభివృద్ధి, హరిత పర్యాటక ప్రాజెక్టులకు పునాదులు వేయడం అభినందనీయం. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, కేబులింగ్, మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రజారోగ్యాన్ని కాపాడే దిశగా ప్రగతిశీల చర్యలు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, నిర్మాణ వ్యర్థాలపై నిఘా, నిబంధనల అమలు వంటి



నిర్ణయాలు పర్యావరణ పునరుత్థానానికి దోహదపడతాయన్నా రు. కులీ కుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారి టీ మార్గదర్శకాలను బలోపేతం చేసి వారసత్వ కట్టడా ల పరిరక్షణకు ఇచ్చిన ప్రాధాన్యత, సాంస్కృతిక చిహ్నా లను పునరుద్ధరించాలన్న సంకల్పానికి నిదర్శనం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి తరఫున, అలాగే తెలంగాణ రాష్ట్ర పౌర సమాజం తరఫున మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణను హరిత తెలంగాణగా తీర్చిదిద్దే ఈ ప్రగతిశీల చర్యలతో భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందుతుందన్నారు.పర్యావరణ పరిరక్షణే పునాదిగా హరిత తెలంగాణ – అభివృద్ధి తెలంగాణ నిలుస్తుందని జాతీయ సలహాదారు, పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలిచైర్మన్.లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ అధినేత డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**మన్సూరాబాద్-నవభూమి జూలై 29:** డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మార్నింగ్ వాక్‌లో భాగంగా ప్రజలతో ప్రత్యక్షంగా భేటీ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారాన్ని పొందేందుకు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి "మార్నింగ్ వాక్ మిషన్" చేపట్టి, రోజువారీగా ప్రజల మధ్యే ఉండే పద్ధతిని అలవాటుగా చేసుకున్నారు. పక్కన ఉన్న సింధూర్ ఎన్‌క్లేవ్ హై రేంజ్ అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి జరిగిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పలు సమస్యలపై చర్చించబడింది.

రోడ్డు ఆక్రమణ, ట్రాఫిక్ అవాంతరాలు, అసాంఘిక కార్యకలాపాల కారణంగా పరిసర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.బస్టాప్ చుట్టూ శుభ్రత లోపాలు, అక్రమ పార్కింగ్, మూత్ర విసర్జన తదితర కారణాల వల్ల అపార్ట్మెంట్లకు వెళ్లే రహదారి అపరిశుభ్రంగా మారిందని తెలియజేశారు.నిరుపయోగమైన సైకిల్ ట్రాక్ వల్ల ప్రధాన రహదారులకు అంతరాయం ఏర్పడుతుందని గతంలో జోనల్ కమిషనర్ పర్యటనలో గుర్తించబడినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన ట్రాఫిక్, సమన్వయంతో సమస్య



పరిష్కరించకపోతే పది రోజులలో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టు హెచ్చరించారు. శానిటేషన్ సమస్యలు అపార్ట్మెంట్ల రహదారి వెంట చెత్త, మట్టికుప్పల వల్ల దుర్వాసనలు వ్యాపిస్తున్నాయని శానిటేషన్ నీలిమకి వివరించగా, రెండు రోజుల్లో ప్రత్యేక శుభ్రత డ్రైవ్ చేపడతామనే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ఇంకుడు గుంతల నిర్వహణపై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది.బీజేపీ నాయకులు హరీష్ రెడ్డి, మొరిశెట్టి సంతోష్, శ్రీధర్ గౌడ్, కేసని హరీష్ తదితరులు పాల్గొన్నారు.మార్గదర్శకాల్లో ప్రజల భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో, ప్రజల సమస్యలపై ప్రత్యక్ష నిఘా, సమన్వయం ద్వారా పరిష్కారం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ప్రతినిధి మానవహితం కోసం మార్నింగ్ వాక్ మన్సూరాబాద్ ప్రజల అభివృద్ధి కోసం చర్యలు కొనసాగుతాయి